క్లుప్తంగా

రోడ్డు ప్రమాదంలో స్కూటరిస్టుకు గాయాలు

కాజులూరు: మండలంలోని **గొల్లపాలెం,** యానం రహదారిలో బందనపూడి **ఊటచె**రువు సెంటర్ వద్ద బుధవారం ఒక **స్కూటరిస్టు** అదుపుతప్పి తీవ్ర గాయాల పాల**య్యాడు. ఈ** సంఘటనకు సంబంధించి స్థానికు**లు తెలిపిన** వివరాల ప్రకారం కాకినాడ జగ**న్నాథపురానికి** చెందిన సబ్బిత సూరిబాబు తన **స్కూటరుపై** కాజులూరు వచ్చి తిరిగి వెళ్లుతున్నాడు. బందనపూడి శివారు ఊటచెరువు సెంటరు వద్దకు వచ్చేసరికి స్కూటరు అదుపుతప్పి రోడుపక్కన ఉన్న గోతిలో పడ్డాడు. ఈ ఘటనలో సూరిబాబు గాయాల పాలవగా స్థానికులు గమనించి చికిత్స నిమిత్తం గొల్లపాలెంలోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు.

వ్యాధుల వ్యాప్తిపై అప్రమత్తత అవసరం



అంగర పీహెచ్‌సీలో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్

కపిలేశ్వరపురం: గర్భిణులు, బాలింతలు, చిన్నారులు సీజనల్ వ్యాధుల వ్యాప్తిపై అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ బి.అనంతరామకృష్ణ సూచించారు. అంగర పీహెచ్‌సీలో బుధవారం ప్రధాన మంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా 21 మంది గర్భిణులను పరీక్షించారు. ఉచితంగా మందులను అందజేశారు. ఇద్దరిని హైరిస్క్‌గా గుర్తించి మెరుగైన వైద్య పరీక్షలకు నివేదించారు. డాక్టర్ అనంతరామకృష్ణ మాట్లాడుతూ సమతుల ఆహారం తీసుకుంటూ క్రమం తప్పకుండా వైద్య పరీక్షలను చేయించుకోవాలని గర్భిణులకు సూచించారు. పోషక విలువలున్న ఆహారంపై ఎంపీహెచ్‌ఈఓ జిత్తుక మల్లికార్జునుడు, హెచ్‌ఈ బి.రామారావు, హెచ్‌వీ తాతపూడి మేరీమణి అవగాహన కల్పించారు. ఈ శిబిరంలో స్టాఫ్ నర్సు బంగారుపాప, ఎంఎల్‌హెచ్‌పీ రమ, ఎర్డీ ఆలీ, ఆరోగ్య కార్యకర్త వెన్నేటి వెంకటేశ్వరరావు, వైద్య, ఆరోగ్య, ఆశ కార్యకర్తలు సేవలందించారు.

20 నుంచి అశిరాంబ అమ్మవారి జాతర

కపిలేశ్వరపురం: అంగర, పడమర ఖండ్రిక గ్రామాల ఆరాధ్య దైవం శ్రీఅశిరాంబ అమ్మవారి జాతరను ఈ నెల 20 నుంచి మూడు రోజులు పాటు నిర్వహించనున్నట్టు బుధవారం నిర్వాహకులు తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా బుధవారం అమ్మవారిని గ్రామ వీధుల్లో ఊరేగించారు. భక్తులు అమ్మవారికి కానుకలు సమర్పించారు. ఈ నెల 20న ఆలయం నుంచి గ్రామ వీధుల్లో జాతర, 21న ఆలయం వద్ద తీర్థం, 22న అమ్మవారికి నైవేద్య సమర్పణ కార్యక్రమాలను నిర్వహించనున్నారు.

పంచాయతీ, సచివాలయ ఉద్యోగులకు శిక్షణ

కపిలేశ్వరపురం (మండపేట): స్థానిక ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం పంచాయతీ పురోగతి సూచిక వెర్షన్ 2.0 – 2023–24 సంబంధించిన అంశాలపై అధికారులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మండపేట ఎంపీడీఓ కె.సత్యనారాయణమూర్తి శిక్షకులు మాట్లాడుతూ పంచాయతీ పరిధిలోని సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను సాధించే దిశగా తొమ్మిది థీమ్‌లతో కార్యాచరణ రూపొందించారన్నారు. గ్రామస్థాయిలో, మండల స్థాయిలో అభివృద్ధిని పర్యవేక్షించే బాధ్యతలను ప్రతి అధికారి చొరవతో పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, ఏఎస్ఎంలు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓ డి. శ్రీనివాసు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ

కపిలేశ్వరపురం (మండపేట): ఏడీఐపీ పథకంలో భాగంగా నియోజకవర్గంలో ఎంపిక చేసిన దివ్యాంగులకు ఉపకరణాలను బుధవారం ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు మండపేట ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో అందజేశారు. కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న పథకంతో విభిన్న ప్రతిభావంతులకు మేలు కలుగుతుందని ఆయన అన్నారు. అలిమ్‌కో ఆధ్వర్యంలో 2024లో రామచంద్రపురంలో నిర్వహించిన శిబిరంలో దివ్యాంగులకు వైకల్య పరీక్షలు నిర్వహించారు. ఎంపిక చేసిన 196 మంది దివ్యాంగులకు రూ.36 లక్షలు విలువైన 13 రకాల సహాయక ఉపకరణాలను పంపిణీ చేసినట్టు కాకినాడ వికలాంగుల సంక్షేమం అసిస్టెంట్ డైరెక్టర్ ఏవై శ్రీనివాస్ తెలిపారు. వికలాంగుల సంక్షేమం పీఆర్ఓ శ్రీరాం, రాయవరం, మండపేట ఎంపీడీఓలు కీర్తి స్పందన, కె.సత్యనారాయణమూర్తి, డిప్యూటీ ఎంపీడీఓ డి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

శాకంబరీదేవిగా దుర్గమ్మ

అమలాపురం టౌన్: స్థానిక కల్వకొలనువీధిలో కొలువై ఉన్న వేప చెట్టు కనకదుర్గమ్మ ఆలయంలో ఆషాఢం మాసం సందర్భంగా అమ్మవారిని పలు రకాల కూరగాయలు, ఆకు కూరలు, పండ్లు, పువ్వులతో బుధవారం అలంకరించారు. భక్తులు అమ్మవారికి పూజలు చేశారు. సంబరాలు ఈనెల 31న ఆలయం వద్ద వైభవంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

దోమ కాటు.. పాడికి చేటు

- పాడి పశువుల ఆరోగ్యంపై శ్రద్ధ అవసరం
- పశువులకు దోమతెర వినియోగం ఉపయోగకరం



పశువుల కొట్టాంలో మేత తీసుకుంటున్న పశువులు

రామచంద్రపురం రూరల్: ఇటీవల కురిసిన, కురుస్తున్న వర్షాలకు ఇళ్ల మధ్య ఉన్న ఖాళీ స్థలాల్లో మురుగు నిలిచి దోమల ఉత్పత్తి కేంద్రాలుగా వెలిశాయి. దీంతో మనుషులే కాదు మూగ జీవాలు కూడా దోమకాటుతో బాధపడుతున్నాయి. దోమ నుంచి పశువులకు కాపాడుకుంటే పాడి పశువుల పోషణ ఆశాజనకంగా ఉంటుంది. లేని పక్షంలో పశువుల ఆరోగ్యం క్షీణించి, పాల దిగుబడి పడిపోతుందని రామచంద్రపురం మండల పశు వైద్యాధికారి డాక్టర్ మేడిశెటి కృష్ణార్జున హెచ్చరిస్తున్నారు. పశువుల సంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలపై వివరించారు.

ఈ సీజన్‌లో దోమలతో ఇబ్బంది..

సాధారణంగా దోమల వల్ల పశువులకు ఇబ్బంది. వర్షాలు పడే సీజన్ కావడంతో సమస్య తీవ్రంగా ఉంటుంది. మురుగులో దోమలు ఉత్పత్తి చెంది పశువులపై ప్రభావం చూపుతాయి. ఈ ప్రభావం పశువులపై చూడాల్సిన అవసరం ఉంది.

సమస్యలు ఇవీ..

- దోమకాటు వల్ల పాల దిగుబడిపై ప్రభావం పడుతుంది. దిగుబడి తగ్గుతుంది.
- మేత సరిగా తీసుకోవు. ఆకలి మందగిస్తుంది.
- మేత తినకపోవడంతో పశువులు బలహీనంగా తయారవుతాయి.
- పశువులు జ్వరం బారిన పడతాయి. పశువుల శరీర ఉష్ణోగ్రత అధికంగా పెరిగిపోతుంది.
- సకాలంలో పశు వైద్యులకు చూపించాలి.
- చర్మం దురద వచ్చి పుండ్లు పడుతుంది. దురదలు, ఇతర అలర్జీకి వైద్యుల సలహా మేరకు మందులు వాడాలి.

జాగ్రత్తలు విధిగా పాటించాలి

- పశువులను పాక లేదా షెడ్డులోకి తరలించే ముందు దోమలులోనికి వెళ్లకుండా చూడాలి.
- పశువులను షెడ్లు/పాకలో కట్టేసిన తరువాత దోమ తెరలు కట్టి తెరకు రంధ్రాలు లేకుండా(పడకుండా) చూడాలి.
- సాయంత్రం వేప ఆకుతో పొగ పెట్టాలి.
- పశువులను కట్టే పాక/షెడ్డు చుట్టూ గుబురు పొదలు లేకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలి.
- పశువులను కట్టేసే ప్రదేశాన్ని సిమెంటుతో ఫ్లోరింగ్ చేసుకోవాలి. తద్వారా పశువుల కాళ్ల వద్ద మురుగు, వ్యర్థాలు నిల్వ ఉండవు.
- షెడ్డును ఎప్పటికప్పుడు శుభ్రం చేసి, మంచి నీటితో కడగాలి. తద్వారా వచ్చిన నీరు కాలువల్లోకి మళ్లించాలి.
- పశువుల వ్యర్థాలు, అవి తినగా వదిలేసిన మేత నిల్వ ఉంచకూడదు. ప్రాంగణాన్ని శుభ్రపరుచుకోవాలి.
- పశువులకు నీటిని అందించే కుడితి తొట్టెల్లో నీటిని నిల్వ ఉంచకుండా శుభ్రంగా ఉండేలా చూడాలి.
- పాక/షెడ్డుల్లో మేత వేసేందుకు గాడి ఎక్కువ లోతులో ఉంచుతున్నారు. మూడు అడుగుల కన్నా
- ఎక్కువగా లోతులో గాడి ఉంచితే మేతలో దోమలు చేరి పశువులు మేత తినే సమయంలో వాటిని బాధిస్తాయి.
- కేవలం అరడుగు నుంచి అడుగు తోతు, రెండు అడుగుల వెడల్పు మాత్రమే మేత గాడి ఉండేలా చూడాలి.

నియోజకవర్గంలో పశువుల వివరాలు..

మండలం	ఆవులు	గేదెలు
రామచంద్రపురం	2159	7288
కె.గంగవరం	4289	8846
కాజులూరు	4830	8332

అప్రమత్తత అవసరం

దోమల వల్ల ఎలాంటి నష్టం జరుగకుండా పశుపోషకులు అప్రమత్తంగా ఉండాలి. జ్వరం, అలర్జీ, దోమకాటు నుంచి పశువులను సంరక్షించుకోవాలి. లేని పక్షంలో పాలదిగుబడిపై ప్రభావం పడి పాడి రైతులు ఒక్కోసారి పెద్ద మొత్తంలో నష్టపోవాల్సి ఉంటుంది.

– మేడిశెట్టి కృష్ణార్జున, పశు వైద్యాధికారి, రామచంద్రపురం మండలం

రేపటి నుంచి బీఎల్వోలకు శిక్షణ

కపిలేశ్వరపురం (మండపేట): జాతీయ, రాష్ట్రీయ ఎన్నికల కమిషనర్ల ఆదేశాలపై ఈనెల 11 నుంచి షెడ్యూల్ ప్రకారం మండపేట నియోజకవర్గంలోని 223 పోలింగ్ బూత్‌ల అధికారులకు శిక్షణ ఇవ్వనున్నట్టు మండపేట నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి, కేఆర్ఆర్‌సీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పి.కృష్ణమూర్తి బుధవారం తెలిపారు. ఇటీవల మాస్టర్ ట్రైనర్ నాగం నాగ శివ, ఏడిద సచివాలయం 1 వెల్ఫేర్ అసిస్టెంట్లు న్యూ ఢిల్లీలో శిక్షణ పొందారని శిక్షణ అంశాలపై బూత్ లెవెల్ అధికారులకు అవగాహన తరగతులను నిర్వహించనున్నామన్నారు. 11న కపిలేశ్వరపురం మండలంలోని 45 మంది బీఎల్‌వోలకు కపిలేశ్వరపురం జెడ్పీ ఉన్నత పాఠశాలలో శిక్షణ తరగతి నిర్వహిస్తామన్నారు. 14న రాయవరం మండలంలో 45 మంది బీఎల్‌ఓలకు రాయవరంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో, 15న మండపేటలో 46 మంది బీఎల్‌ఓలకు మున్సిపల్ కార్యాలయంలో, 16న మండపేట రూరల్ మండలంలోని 45 మంది బీఎల్వోలకు మండపేట ఎంపీడీఓ కార్యాలయ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో, 17న రాయవరం, కపిలేశ్వరపురం, మండపేట రూరల్ మండలాల్లోని మిగి లిన 42 మంది బీఎల్వోలకు మండపేట ఎంపీడీఓ కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ హాల్లో శిక్షణ ఇవ్వనున్నట్టు తెలిపారు.

విద్యుత్ సరఫరాకు నేడు అంతరాయం

కె.గంగవరం: మండలంలోని పలు గ్రామాల్లో గురువారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని రామచంద్రపురం ఈఈ కె.రత్నాలరావు తెలిపారు. దంగేరు, కూళ్ల 11 కేవీ ఫీడర్ పరిధిలోని లైన్ల మీద ఉన్న చెట్టు కొమ్మలు తొలగించే నేపథ్యంలో దంగేరు, కూళ్ల, కుందూరులోని పరిశ్రమలకు, కపిలేశ్వరపురం మండలంలోని మాచర, కోరుమిల్లి, వాకతిప్పకు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు.

దోమలతో ప్రాణాంతక వ్యాధుల వ్యాప్తి



వెదురుపాకలో డెంగీపై అవగాహన కల్పిస్తున్న జిల్లా మలేరియా అధికారి డాక్టర్ వెంకటేశ్వరరావు

రాయవరం: దోమలతో ప్రాణాంతక వ్యాధుల వ్యాప్తిస్తాయని, ప్రజలు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని జిల్లా మలేరియా అధికారి డాక్టర్ ఎస్.వెంకటేశ్వరరావు తెలిపారు. రాయవరం మండలం వెదురుపాకలో ఆయన బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా డీఎంవో మాట్లాడుతూ ఏడిస్ దోమ కుట్టడం వలన డెంగీ వస్తుందన్నారు. డెంగీ దోమలు నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో వృద్ధి చెందుతుందన్నారు. ప్రతి శుక్రవారం డ్రైడేగా పాటించాలని సూచించారు. గతేడాది జిల్లాలో 234 డెంగీ కేసులు నమోదు కాగా, ఈ ఏడాది ఇప్పటి వరకు 14 డెంగీ, రెండు మలేరియా కేసులు నమోదైనట్లు తెలిపారు. ఐదేళ్లుగా డెంగీ కేసులు జిల్లాలో నమోదు కాలేదని, మారేడుమిల్లి, ఛత్తీస్‌ఘఢ్‌కు వ్యాపార నిమిత్తం వెళ్లిన వారికి మలేరియా సోకినట్టు తెలిపారు. వెదురుపాక దళితపేటలో అపరిశుభ్రంగా ఉన్న పరిస్థితులను ఆయన గుర్తించారు. అక్కడ డెంగీ కారక లార్వాను గుర్తించారు. అనంతరం డెంగీపై స్థానిక ప్రజలకు అవగాహన కల్పించారు. రాయవరం పీహెచ్‌సీని సందర్శించి వైద్యులు అనిరుధ్, రమ్యలకు అవసరమైన సూచనలు చేశారు. ఆయన వెంట సబ్ యూనిట్ అధికారి దీనదయాళ్ బిషప్, జిల్లా ల్యాబ్ టెక్నీషియన్ నాగరాజు, సూపర్‌వైజర్ అప్పారావుచౌదరి తదితరులున్నారు.

క్యాన్సర్ నివారణకు ఆధునిక చికిత్స పద్ధతులు



మండపేటలో మాట్లాడుతున్న డాక్టర్ వీబీటీ రాజు

కపిలేశ్వరపురం (మండపేట): అవగాహనతో క్యాన్సర్ వ్యాధిని జయించవచ్చని కమ్యూనిటీ పారా మెడిక్స్– ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (పీఎంపీ) జాతీయ ప్రధాన కార్యదర్శి వీబీటీరాజు అన్నారు. అసోసియేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా అధ్యక్షుడు కోన సత్యనారాయణ అధ్యక్షతన క్యాన్సర్ వ్యాధిపై అవగాహన సమావేశం నిర్వహించారు. మండపేటలోని ఏఎస్ఎన్ గ్రాండ్ హాల్‌లో నిర్వహించిన సదస్సులో వీబీటీ రాజు పీఎంపీలకు క్యాన్సర్ లక్షణాలు, శరీరంపై చూపే ప్రభావాలు, ఆధునిక చికిత్స పద్ధతులపై అవగాహన కల్పించారు. అసోసియేషన్ జాతీయ ఉపాధ్యక్షుడు, తోరాటి ప్రభాకరరావు మాట్లాడుతూ ప్రజారోగ్యం పరిరక్షణలో పీఎంపీల పాత్రను వివరించారు. రాజమహేంద్రవరంలోని డెల్టా హాస్పిటల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ రిమ్మలపూడి నితిన్, యూరాలజిస్ట్ యేళ్ళ చంద్ర, న్యూరాలజిస్ట్ దీపక్ శ్రీనివాస్ వారి విభాగాలకు సంబంధించిన అధునాతన అంశాలను వివరించారు. కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగుమళ్ల రాంబాబు, జిల్లా అధ్యక్షుడు బళ్ల శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి సూరంపూడి వీరభద్రరావు, కోశాధికారి మట్టా వీరబాబు, గౌరవ అధ్యక్షుడు బళ్లా వెంకటరమణ, రామచంద్రపురం, కె గంగవరం మండల కమిటీల అధ్యక్షులు తదితరులు అవగాహన కల్పించిన వైద్యులను సత్కరించారు.

కదం తొక్కిన కార్మిక లోకం

- కార్మిక హక్కుల సాధన కోసం పోరాటం
- కూటమి ప్రభుత్వానికి పాలించే అర్హతలేదంటూ నినాదాలు, ర్యాలీలు



మండపేట పట్టణ వీధుల్లో ర్యాలీగా సాగుతున్న శ్రామికులు



రామచంద్రపురం ప్రధాన రహదారిలో ర్యాలీ చేస్తున్న కార్మిక సంఘాలు

కపిలేశ్వరపురం (మండపేట): శ్రామికలోకం పోరుబాట పట్టింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులను అణగదొక్కుతోందంటూ మండి పండిపడ్డారు. దీర్ఘకాలంగా అమలుకు నోచుకోని తమ డిమాండ్లను నినాదాల రూపంలో ప్రజా క్షేత్రంలో వినిపించారు. అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్, భవన నిర్మాణ సంఘం, మున్సిపల్ వర్కర్స్ యూనియన్, ఆశా వర్కర్స్ యూనియన్, శానిటరీ వర్కర్స్ యూనియన్, మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకుల సంఘం, డ్వాక్రా యానిమేటర్స్ యూనియన్ ఆధ్వర్యంలోని శ్రామికులు అడుగులో అడుగు వేసుకుంటూ, ఎర్ర జెండా చేతపట్టి మండపేట పట్టణ వీధుల్లో కదం తొక్కారు. తమను అష్టకష్టాలు పాలు చేస్తున్న కూటమి ప్రభుత్వానికి పాలించే అర్హత లేదన్నారు.సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం పలు ప్రజా సంఘాల పరిధిలోని శ్రామికులు సమ్మెకు దిగారు. సీఐటీయూ అనుబంధ ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో మండపేట మున్సిపల్ కార్యాలయం నుంచి కేపీరోడ్డు మీదుగా తహసీల్దార్ కార్యాలయం వరకూ భారీ కార్మిక ప్రదర్శన నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. శ్రామికులకు యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు పి.సురేంద్ర, మండపేట పట్టణ, మండల కమిటీ నాయకులు సంఘీభావం తెలిపారు. సీఐటీయూ జిల్లా కోశాధికారి కె.కృష్ణవేణి, ఆయా సంఘాల నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల నాయకులు సీహెచ్. రాణి, కె. నరేంద్ర, ఎం. సూర్యకుమారి, ప్రజా సంఘాల నాయకులు పి. కాళిదాసు, బి. కొండ, ఎం.బేబీ, పి.నాగమణి, కుసుమ తదితరులు

రాయవరంలో..

రాయవరం: దేశవ్యాప్త సమ్మెలో భాగంగా అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం రాయవరంలో కార్మికులు సమ్మె చేపట్టారు. స్థానిక తహసీల్దారు కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి, తమ న్యాయమైన కోర్కెలు తీర్చాలని డిమాండ్ చేస్తూ ప్రధాన రహదారిలో ర్యాలీ చేపట్టారు. సీఐటీయూ మండల కన్వీనర్ డి.ఆదిలక్ష్మి, అంగన్‌వాడీ వర్కర్స్ అసోసియేషన్ నేతలు ఎస్.కృష్ణకుమారి, సత్యవేణి, పాఠశాల ఆయాల అసోసియేషన్ నేతలు, భవన నిర్మాణ కార్మికుల ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ధర్నాలో అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నేతలు కమల, పద్మావతి, మిడ్ డే మీల్ వర్కర్స్ నేత ఉంగరాల త్రివేణి, ఎలక్ట్రీషియన్స్ యూనియన్ నేత బేరా దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

రామచంద్రపురంలో..

రామచంద్రపురం: కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను రామచంద్రపురం కార్మికులు విజయవంతం చేశారు. సీఐటీయూ, ఏఐటీయూసీ, ఐఎఫ్‌టీయూ తదితర ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కార్మికులతో పట్టణంలోని ప్రధాన రహదారిలో భారీ ర్యాలీ నిర్వహించారు. మార్కెట్ సెంటర్ నుంచి వందలాదిగా వచ్చిన కార్మికులతో రాజగోపాల్ సెంటర్ వరకు ర్యాలీగా వెళ్లి రాజగోపాల్ సెంటర్లో మానవ హారంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సమ్మెను ఉద్దేశించి ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఉండవల్లి గోపాల్, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నూకల బలరాం మాట్లాడుతూ నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యావసర ధరలు తగ్గించాలని, రైతు పండించే అన్ని రకాల పంటలకు గిట్టుబాటు ధరలకు చట్టం చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం కార్మికులను బానిసలుగా మార్చే చట్టాలను తీసుకొచ్చి కార్మికులకు అన్యాయం చేయాలని చూస్తుందన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ ప్రాజెక్టు అధ్యక్షుడు మేడిశెట్టి దుర్గమ్మ, శ్రీదేవి, ఆశ జిల్లా ప్రధాన కార్యదర్శి మలక సుభాషిణి, పీఏసీఎస్ రాష్ట్ర నాయకులు పెంకె సత్యనారయణ, ఏఐటీయూసీ నాయకులు పి.రాము, మిడ్ డే మీల్ ప్రధాన కార్యదర్శి కె.సత్య వేణి, మున్సిపల్ నాయకులు, అంగన్వాడీలు, ఆశాలు, మిడ్డే మీల్స్, స్కూల్స్ శానిటేషన్ వర్కర్స్, ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్, ఆర్పీలు, మున్సిపల్ వర్కర్లు పాల్గొన్నారు.

పాఠశాలకు సీసీ కెమెరాల బహూకరణ



ద్రాక్షారామ జెడ్పీ హైస్కూల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయిస్తున్న పూర్వ విద్యార్థులు

రామచంద్రపురం రూరల్: తమ ఉన్నతికి దోహదం చేసిన పాఠశాలకు ఏమైనా చేయాలన్న తలంపుతో ద్రాక్షారామ జెడ్పీ హైస్కూల్ 2007 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు రూ.50 వేలు విలువైన సీసీ కెమెరాలను బుధవారం ఏర్పాటు చేశారు. ఆ బ్యాచ్‌కు చెందిన చిట్టూరి రాము, రెడ్డి మణికంఠ వారి స్నేహితులు తమకు ఇంగ్లీషు బోధించిన అరవ విస్సు మాస్టారి సూచనతో పాఠశాలలో 8 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి.శేఖర్, పీడీ ఆని శ్రీనివాస్, ఉపాధ్యాయులు కోటి ప్రసాద్, బొడ్డు సూరిబాబు, గణేష్, ఉమా తదితరులు పాల్గొన్నారు.

12న పెన్షనర్ల సమావేశం

కపిలేశ్వరపురం (మండపేట): మండపేటలోని జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో ఈ నెల 12న రిటైర్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ మండపేట శాఖ సమావేశం నిర్వహించనున్నట్టు అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు దేవళ్ల సత్యనారయణ, పెంకే గోవిందరావు బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభమయ్యే సమావేశంలో మండలంలోని పట్టణం, గ్రామాల్లోని రిటైర్డ్ పెన్షనర్లు హాజరవుతారన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా 15న నిర్వహించ తలపెట్టిన ధర్నా కార్యక్రమం నిర్వహణ, ఇన్‌కంటాక్స్, ఈహెచ్ఎస్ తదితర అంశాలపై చర్చిస్తామని సత్యనారాయణ, గోవిందరావు తెలిపారు.

గుర్తు తెలియని వృద్ధుడి మృతి



గుర్తు తెలియని మృతదేహం

కాకినాడ క్రైం: కాకినాడలోని బాలాత్రిపుర సుందరి దేవాలయం సమీపంలో ఓ గుర్తు తెలియని వృద్ధుని మృతదేహం కనిపించడంతో స్థానికులు బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. కాకినాడ టూ టౌన్ పోలీసులు మృతదేహాన్ని పరిశీలించి జీజీహెచ్ మార్చురీలో భద్రపరిచారు. మృతుని వయసు సుమారు 60 ఏళ్లు ఉంటాయని అనారోగ్యంలో రోడ్డు పక్కన మృతి చెంది ఉంటాడని భావిస్తున్నామన్నారు. స్థానికుల ద్వారా ఇతడి స్వస్థలం ద్రాక్షారామ అని తెలిసిందన్నారు. వంగపండు రంగు టీ షర్టు, కాఫీ రంగు లుంగీ ధరించి ఉన్నాడని ఆచూకీ తెలిసిన వారు కాకినాడ టూ టౌన్ పోలీస్‌స్టేషన్‌ను సంప్రదించాలని కోరారు.

కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా పాలన



కాజులూరు ఎంపీడీవో రాంబాబుకు వినతిపత్రం అందజేస్తున్న వామపక్షాల నాయకులు

కాజులూరు: కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పాలన సాగిస్తున్నాయని ఏపీ కౌలు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వల్లు రాజబాబు అన్నారు. రైతులు, కార్మికుల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ బుధవారం వామపక్షాల ఆధ్వర్యంలో చేపట్టిన దేశవ్యాప్త సమ్మెలో భాగంగా రాజబాబు ఆధ్వర్యంలో ర్యాలీలు ఆందోళనలు నిర్వహించారు. ఆశా వలంటీర్లు, స్కీం వర్కర్లు, ఉపాధి కూలీలు కౌలు రైతులు అధిక సంఖ్యలో పాల్గొని కాజులూరు గ్రామ వీధుల్లో ర్యాలీలు నిర్వహించి ఎంపీడీఓ జె.రాంబాబుకు వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో ఎల్.దుర్గాదేవి, జి.లోవకుమారి, ఎల్.అమ్మాజీ, ఎస్.సూర్యకుమారి, బి.సత్యఅనంతలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

‘ప్రేమకు ఆహ్వానం’ పుస్తకావిష్కరణ

అమలాపురం టౌన్: హిమాలయ గురువులు మహావతార్ బాబాజీ నాగరాజ్ చెప్పిన అంశాలను ఇవాన్నే డెలాఫ్లోర్ ఆటోమేటిక్ రైటింగ్ ద్వారా రాసిన ఆంగ్ల పుస్తకానికి అనువాదమైన ‘ప్రేమ ఆహ్వానం’ పుస్తకాన్ని అమలాపురానికి చెందిన పుస్తక తుది పరిశీలకుడు, రచయిత పుత్సా కృష్ణ కామేశ్వర్ బుధవారం ఆవిష్కరించారు. పి.గౌతమి, ఎం.మాధవి, ఎస్. శైలజ, ఎస్.జ్వాల, సుధ, శ్రీపాద వల్లి ఈ పుస్తకాన్ని తెలుగులోకి అనువదించి అయినవిల్లి విఘ్నేశ్వరస్వామి దేవస్థానం ప్రాంగణంలో ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అమలాపురానికి చెందిన రుద్రరాజు విశ్వనాథరాజు ఈ పుస్తకాన్ని ప్రచురించారు. జ్ఞానోదయం పొందిన వారికి 108 జ్ఞాపికలు ఈ పుస్తకంలో ఉంటాయని పుస్తక పరిశీలకులు కృష్ణ కామేశ్వర్ తెలిపారు. పుస్తకావిష్కరణ కార్యక్రమంలో బాబాజీ భక్తులు పాల్గొని ప్రేమకు ఆహ్వానం పుస్తకాలను అందుకున్నారు.

త్రిసభ్య కమిటీల ఏర్పాటు

కె.గంగవరం: మండలంలోని పలు సొసైటీల్లో త్రిసభ్య కమిటీల నియామకం జరిగింది. దంగేరు సొసైటీకి సంబంధించి చైర్‌పర్సన్‌గా ఓబులనేని సీతారామయ్య, సభ్యులుగా దంగేటి విజయఅన్నపూర్ణ, మోర్త చినసత్తియ్య, కె.గంగవరం చైర్‌పర్స్‌గా నేమాని సత్యనారాయణ సభ్యులుగా అల్లూరి శ్రీనివాసరావు, గంగాపాత్రుల కాశీవిశ్వనాథ్, కుందూరు పీఏసీఎస్ చైర్‌పర్సన్‌గా నెక్కింటి బాబా శ్రీ సత్యసాయి హనుమాన్, పామర్రు సొసైటీ చైర్‌పర్సన్‌గా చుండ్రు వీవీ సత్యసుబ్బారావు చౌదరి, సభ్యులుగా దేవరపల్లి వెంకటేశ్వరరావు, సుందరపల్లి వీరబ్రహ్మాజీ, పాణింగపల్లి సొసైటీ చైర్‌పర్సన్‌గా బలుసు వీర వెంకట కృష్ణప్రసాద్, సభ్యులుగా వాసంశెట్టి రమణ, పెందుర్తి శేషయ్య, వట్రపూడి సొసైటీ చైర్‌పర్సన్‌గా దూడల నరేష్, సభ్యులుగా దొడ్డిపట్ల సత్యసాయిరామ్, సుందరపల్లి మురళీకృష్ణ, ఊడిమూడి సొసైటీ చైర్‌పర్సన్‌గా గాలి మకర జ్యోతి, సభ్యులుగా కొమ్ము వెంకట్రావు, దాసరి జాన్, యర్రపోతవరం సొసైటీ చైర్‌పర్సన్‌గా సాపిరెడ్డి విశ్వనాథబాలాజీ, సభ్యులుగా మల్లిపూడి మోహనరావు, శీలం వెంకట్రావు, కుడుపూరు సొసైటీ చైర్‌పర్సన్‌గా సత్యనారాయణ చౌదరి, సభ్యులు మేడిశెట్టి శ్రీనివాసరావు, నునే లక్ష్మయ్యలు ఎంపికైనట్లు ఉత్తర్వులు అందాయి.

పీఏసీఎస్‌లకు త్రిసభ్య కమిటీ నియామకం



మండపేటలో ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలుపుతున్న సభ్యులు

కపిలేశ్వరపురం (మండపేట): నియోజకవర్గంలోని వ్యవసాయ సహకార సంఘాలకు త్రిసభ్య కమిటీలను నియమించారు. నియమితులైన మండపేట, రాయవరం చైర్మన్లు, సభ్యులు బుధవారం మండపేటలో ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావును కలిసి కృతజ్ఞతలు తెలిపారు. మండపేట పీఏసీఎస్ చైర్మన్‌గా కుక్కల రామారావు, సభ్యులుగా పైడిమళ్ల డేవిడ్ రాజు, పడాల జన్నయ్య, మాచవరం చైర్మన్‌గా మేడపాటి రవీంద్రరెడ్డి, సభ్యులుగా తీపర్తి శ్రీరమేష్, మోర్త దావీదు, పసలపూడి చైర్మన్‌గా సత్తి వెంకటకృష్ణారెడ్డి, సభ్యులుగా అనసూరి శ్రీనివాసరావు, బుంగ పెద్ద నియమితులయ్యారు.

పీఏఐపై ఒక రోజు శిక్షణ



రామచంద్రపురం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో శిక్షణలో పాల్గొన్న ఉద్యోగులు

రామచంద్రపురం రూరల్: రామచంద్రపురం మండలంలో ఆర్‌జీఎస్ఏ కార్యాచరణ ప్రణాళిక 2025–26 లో భాగంగా పీఏఐ (పంచాయతీ అడ్వాన్స్‌మెంట్ ఇండెక్స్)పై ఒక రోజు శిక్షణ కార్యక్రమం ఎంపీడీఓ కడలి పద్మజ్యోతి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, ఏఎస్ఎంలకు మాస్టర్ ట్రైనర్స్ పెట్టా సత్యనారాయణ, వలివేటి సూర్య సుబ్రహ్మణ్యం, పాలంకి రాజులు శిక్షణ అందించారు. పంచాయతీల పురోగతి సూచికల ప్రాధాన్యతను, అవసరాన్ని వివరించి వాటి తయారీకి అవసరమైన విధి, విధానాలను వివరించారు.